విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టరు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana సంపుటి:1, సంచిక:210 | volume: 1, Issue:210 | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## భారత్ ఇజ్రాయెల్ ప్రత్యేక సంబంధాలు



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహూ మధ్య విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా భారత్ ఇజ్రాయెల్ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాలని ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రకటించారు. ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్యం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించాలని నాయకులు అంగీకరించారు. ముఖ్యంగా కీలక మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల భాగస్వామ్యాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనాభివృద్ధి, పారిశ్రామిక పురోగతిలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో సహకారాన్ని మరింత విస్తరించేందుకు వ్యవసాయ ప్రావీణ్య కేంద్రాల సంఖ్యను 100కు పెంచాలని నిర్ణయించారు. ఈ కేంద్రాలు రైతులకు ఆధునిక సాంకేతికతలు, ఉత్తమ పద్ధతులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతుల ఆదాయ వృద్ధి, ఉత్పాదకత పెంపుకు ఈ చర్యలు దోహదపడతాయని భావిస్తున్నారు. భారత్–ఇజ్రాయెల్ మధ్య ఈ కొత్త దశ సంబంధాలు ఆర్థిక, సాంకేతిక, వ్యవసాయ రంగాల్లో పరస్పరాభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం, సహకారం మరింతగా బలపడే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఇళ్ల కూల్చివేతలపై ఈటల ఆగ్రహం



**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ బడుగు జీవులపై ఒత్తిడి తీసుకొస్తోందని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఆరోపించారు. మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఉన్న నివాసాన్ని కూడా తొలగించడం దారుణమని వ్యాఖ్యానించారు. ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు తక్షణ ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మాణం చేపట్టడం విడ్డూరమని అన్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా సామాన్యులపై మాత్రమే కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద భూముల అన్యాక్రాంతంపై కూడా స్పందించాలన్నారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల ఇళ్లను కూల్చి అభివృద్ధి పేరుతో చర్యలు తీసుకోవడం సరికాదని హెచ్చరించారు. బాధితుల తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## మహాప్రభు కృపకు శంకుస్థాపన



**జంషెడ్‌పూర్:** ద్రౌపది ముర్ము జార్ఖండ్ రాష్ట్రంలోని జంషెడ్‌పూర్ లో నిర్మించనున్న శ్రీ జగన్నాథ ఆలయం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ భారత ఆధ్యాత్మిక సంప్రదాయంలో ప్రేమ, కరుణలకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. ప్రతి జీవిపై, ప్రతి వృక్షంపై దయాభావం కలిగి ఉండాలని మన సంస్కృతి ఉపదేశిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ విలువలు కీలకమని ఆమె అన్నారు. మహాప్రభు జగన్నాథుడు సర్వలోకాధిపతి అని, ఆయన కృప సమస్త మానవాళిపై సమానంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎలాంటి భేదభావం లేకుండా అందరికీ అనుగ్రహం చెల్లుతుందని చెప్పారు. ఈ సందేశం సమానత్వానికి మార్గదర్శకమని వివరించారు. భక్తులకు ధార్మిక సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భూమిపూజ జార్ఖండ్‌లో భక్తి, ఐక్యత భావాలను మరింత బలపరిచింది.

## కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై దోషులకు

# శిక్ష విధించాలి




**నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్‌లో జరిగిన కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 రోజుల్లో దోషులపై చర్యలు తీసుకోకపోతే హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. అమాయక చిన్నారి మృతికి కారణమైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నా బడుగు, బలహీన వర్గాల ప్రజలపై వివక్ష, దాడులు కొనసాగడం బాధాకరమని అన్నారు. ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు విధించడం సమంజసం కాదని పేర్కొన్నారు. దేవుడిని దర్శించుకునే హక్కు బలహీన వర్గాలకు లేదా అని ప్రశ్నించారు. కుమ్మెర ఘటనలో దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. న్యాయం సాధించే వరకు బాధితుల పక్షాన నిలుస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## త్రిస్సూర్‌లో ఆలయ ఉత్సవంలో ఏనుగు దాడి కలకలం



**తిరువనంతపురం:** కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్ జిల్లాలో నిర్వహించిన ఆలయ ఉత్సవం విషాద ఛాయలను సంతరించుకుంది. దేవుడి ప్రభను ఏనుగుపై ఊరేగించేందుకు చేసిన ఏర్పాట్ల మధ్య అకస్మాత్తుగా ఏనుగు ఆగ్రహానికి లోనై ఒక వ్యక్తిపై దాడి చేసింది. ఉత్సవ వేడుకల మధ్య జరిగిన ఈ ఘటన భక్తులను భయాందోళనలకు గురి చేసింది. సంఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రి 0స్తున్నాయి. సమాచారం ప్రకారం, దేవుడి ప్రభను పట్టుకుని నిల్చొన్న వ్యక్తి ఏనుగుపైకి ఎక్కిన కొద్ది సేపటికే ఆ జంతువు అశాంతిగా ప్రవర్తించింది. అనూహ్యంగా తొండంతో అతని కాళ్లు పట్టుకుని గాల్లోకి ఎత్తి తలకిందులుగా తిప్పి నేలకేసి బాదింది. ఒక్కసారిగా జరిగిన ఈ పరిణామంతో అక్కడ ఉన్న పూజారులు, భక్తులు పరుగులు తీశారు. ప్రాంగణంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ఆలయ ఉత్సవాల సమయంలో భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఏనుగులను ఉపయోగించే వేడుకల సందర్భంలో అదనపు జాగ్రత్తలు, వైద్య సదుపాయాలు, నియంత్రణ చర్యలు తప్పనిసరి చేయాలని పరిశీలిస్తున్నారు. ఘటనపై విచారణ కొనసాగుతోంది.

## బీజాపూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు



**రాయపూర్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్ర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనతో జిల్లా వ్యాప్తంగా అప్రమత్తత పెంచారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఇంద్రావతి నది తీరంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నారని తెలిసింది. ఈ సమాచారంతో భద్రతా బలగాలు ప్రత్యేక గాలింపు చర్యలు ప్రారంభించాయి. కాంబింగ్ కొనసాగుతుండగా అక్కడ దాగి ఉన్న మావోయిస్టులు అకస్మాత్తుగా కాల్పులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. దీనికి ప్రతిగా భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. జరిగిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్లు ధృవీకరించారు. సంఘటన స్థలంలో ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం మృతదేహాలను గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఎదురుకాల్పుల అనంతరం ప్రాంతంలో భద్రతా బలగాలు మరింత ముమ్మర కాంబింగ్ చేపట్టాయి. పరిసర గ్రామాల్లో అప్రమత్తత చర్యలు కొనసాగుతున్నాయి. మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి...



**–మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి...**

**రామాయంపేట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి)** భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ప్రజలపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం రామాయంపేట పట్టణంలోని కోమటిపల్లిలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పున: నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు మెదక్ జిల్లా ప్రజలందరిపై నిండుగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్, చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్, నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, ఉమా మహేశ్వర్ , హస్నోదిన్, శ్రీకాంత్ సాగర్, శ్రవణ్ గౌడ్,పాతూరి సాయి, శ్రీనివాస్ నాయక్, వంజరి మహేష్, పోల్కశీ నాగార్జున, రొయ్యల మధుకర్, మర్కు రాజు సాగర్, పోచమ్మల అశోక్, అల్లాడి వెంకటేష్, మేక్కొండ వంశీ సాగర్, సరాఫ్ నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు జర్పుల సేవ్య నాయక్ కుటుంబానికి అండగా నిలిచిన

**–రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్& స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్...**

**కల్వకుర్తి ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోని గానుగు మర్ల తండ గ్రామపంచాయ పరిధిలోని పోచమ్మ గడ్డ తండా కు చెందిన జర్పుల సేవ్య నాయక్ ఉదయం అనారోగ్య కారణాలవల్ల మరణించారు.వారి పార్థవ దేహానికి నివాళులర్పించి పూలమాలవేసి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అలాగే గానుగు మల్ల తండా సర్పంచ్ సేవ్య నాయక్ 10000 పదివేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ అనాథ నిరుపేద మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని గానుగు మల్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ గడ్డ తండకు చెందిన జర్పుల సేవ్య నాయక్ చాలా నిరుపేద కుటుంబమని అట్టి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఎలాంటి సహాయ సహకారాలు చేయాలన్న మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ తన చారిటబుల్ ట్రస్ట్ నుండి 5వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని అలాగే స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ 10వేల రూపాయలను మొత్తం 15 వేల రూపాయలను మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుడు జర్పుల సేవ్య నాయక్ కుటుంబానికి అందించడం జరిగిందని ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్పతి నాయకులు టిక్ లాల్ శంకర్ సేవ్య కిషన్ తేజు నవీన్ రాము ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరం

**–రాజన్న సిరిసిల్ల ఎస్పీ, మహేష్ బి.గితే ఆదేశానుసారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా...**



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :26 (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం పోలీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం తేది 27.02.2026 రోజున ఉదయం 10, గంటలకు పోలీస్ స్టేషన్ నందు, అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం. చేసుకోవాలని, ఎల్లారెడ్డిపేట మండలంలో ని ట్రాక్టర్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ట్రావెల్స్ డ్రైవర్లు, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే,రాహుల్ రెడ్డి, తెలిపినారు.

## పాప కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

**–ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీల, ఐక్య పోరాట సమితి సలహాదారు న్యాయవాది పసుల కృష్ణ....**

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 26 : (మన వార్త ప్రతినిధి)** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75, సంవత్సరాలు గడుస్తున్న కులోన్మాదం మతోన్మాదం ఇంకా పెట్రేగిపోతునే ఉందని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ,ల ఎల్లారెడ్డిపేట మండల ఐక్య పోరాట సమితి సలహాదారు లు న్యాయవాది పసుల కృష్ణ అన్నారు, ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ,విగ్రహం ఎదుట కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ,ల ఐక్య పోరాట సమితి రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ల ఐక్య పోరాట సమితి మండల సలహాదారు న్యాయవాది పసుల కృష్ణ, మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో జరిగిన పాప హత్య కేసులో అక్కడి పోలీసులు 8 మందిపై కేసులు నమోదు చేసి అందులో కేవలం ముగ్గురినే అరెస్టు చూపిన పోలీసుల ది కంటి తుడుపు చర్య అని ఆయన అన్నారు, 8 మంది పై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపి పాప కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 18,వ తేదీన నాగర్ కర్నూల్ లోని దేవాలయం లోకి రజక కులానికి చెందిన ఆమే భర్త కుటుంబ సభ్యులు కలిసి దర్శనానికి వెళ్లగా పెత్తందారులు గుడిలోనికి వెళ్ళకుండా అడ్డుకోవడంతో పాటు ఆమె ప్రశ్నించినందుకు రెడ్డి,సామాజిక వర్గానికి చెందిన వారు ఆమెను ఆమె భర్తను కొట్టి పాపను తన్నడంతో పాప మరణించిందని ఆ పాప మరణానికి కారకులైన వారిని అక్కడి డిఎస్పి, సీఐ, ఎస్ఐ, ఎస్సై లు, హత్య నేరం కేసు నమోదు చేయకుండా వదిలిపెట్టి బాధితులపైనే కేసులు నమోదు చేయడం ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు, గతంలో కులోన్మాదం వల్ల చుండూరు కారంచేడు సంఘటనలు జరిగాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా భారత రాజ్యాంగం అమలు చేసుకుంటున్న ఈ తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు, భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు దేవాలయాల్లో దేవుని దర్శించుకునే హక్కు అందరికీ భారత రాజ్యాంగం ప్రకారం కల్పించబడిందన్నారు, చైనా రష్యా ఇతర దేశాలతో పోటీపడే స్థాయిలో ఉన్న భారతదేశం కులోన్మాదం మతోన్మాదంతో పోటీ పడలేమన్నారు,ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నర్సింలు,ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ,ల ఐక్య కార్యచరణ కమిటీ మండల కన్వీనర్ బండారి బాల్రెడ్డి , ప్రతినిధులు కదిరే భాస్కర్ గౌడ్ , సాయి ప్రేమ్ , ఎడ్ల రాజ్ కుమార్,ఎడ్ల సందీప్ , లింగాల సందీప్ , జి మల్లేశం, జి సురేష్ పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అంగూరి ప్రవీణ్, బీపేట మల్లేష్,మందాటి రాజు యాదవ్, మానుక నాగరాజు యాదవ్, దండు శ్రీనివాస్ ముదిరాజ్, రవి జుబేర్, జీడి శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,




## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కె సాబేర బేగం గౌస్



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:26 (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం అల్మస్ పూర్ చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటిని నిర్మాణం చేసి పూర్తిచేసుకుని సోనావేణి పర్శరాములు –భాగ్య ఇవాళ గృహప్రవేశం జరిపారు..ఈకార్యక్రమం లో అల్మస్ పూర్ సర్పంచ్ నాగేల్లి వెంకటరెడ్డి,ఉప సర్పంచ్ కోర్రి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, గుర్రాల రాజు రెడ్డి, చెట్టిపల్లి బాలయ్య, లింగంపల్లి సత్తయ్య, కార్యదర్శి సంజీవ్, యాదవ సంఘము అధ్యక్షులు కేశవని సురేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## బోరు మోటార్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 26 (మన వార్తా ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో,ని నారాయణపూర్ గ్రామంలో, మైనార్టీ ఫంక్షన్ హాల్ దగ్గర బోరు మోటర్ ను గురువారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం, ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ దృష్టికి మైనార్టీలకు నీటి ఇబ్బంది ఉన్నదని తెలియజేయడం జరిగిందన్నారు, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ బోరు వేసి మోటార్ ను పంపించడం జరిగిందని అన్నారు, ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే, మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్కే జాఫర్, నాయకులు షేక్ గౌస్, సిరిపురం మహేందర్, దొమ్మాటి రాజు , షేక్ సమ్మద్, నన్నేమియా, ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**–కుమ్మెర ఘటనపై దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి....**

**రాయపోల్ ఫిబ్రవరి 26 (మన వార్త):** నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల నిర్వహించిన మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్త ఘటనపై చర్యలు తీసుకోవాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ గౌరీగారి పరశురాములు గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు రజక రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా యువజన నాయకులు కర్ణాకర్ డిమాండ్ చేస్తూ బుధవారం రాత్రి రాయపోల్ మండల కేంద్రంలో రజక సంఘం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేవాలయ దర్శనానికి వెళ్లిన రజక (బీసీ) కుటుంబంపై కొందరు నిర్వాహకులు దాడి చేయడంతో రెండు నెలల శిశువు మృతి చెందిన ఘటనపై సంఘం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాకలి కుటుంబ సభ్యులను ఆలయంలోకి అనుమతించకపోవడంతో వాగ్వాదం జరిగి, అనంతరం దాడికి దిగారని ఆరోపించారు. దాడి సమయంలో చిన్నారిని కాలితో తన్నడంతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో కొందరు స్థానిక నాయకుల అనుచరులు పాల్గొన్నారని బాధితులు ఆరోపించారు. అయితే ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల నుంచి అధికారిక స్పందన రాలేదని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా స్వీకరించలేదని, బాధితులపైనే కేసులు నమోదు చేశారని వాపోయారు. 100కు ఫోన్ చేసినప్పటికీ పోలీసులు ఆలస్యంగా వచ్చారని ఆరోపించారు. ఈ ఘటన పై బీసీ హక్కుల పరిరక్షణ సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కార్యక్రమంలో పీర్లపల్లి రవి, చెప్యాల స్వామి, చింతకింది మహేష్, మహమ్మద్ సాజిద్, నవీన్ ,వెంకటేశం, నరసింహ చారి, బాబు , మల్లయ్య మానవత్వవాదులు పాల్గొన్నారు



## ఆర్ ఎక్సర్ట్ టెలిమెడిసిన్ బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**కొడిమ్యాల: ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల గ్రామంలో శ్రీబాలాజీ హాస్పిటల్ డాక్టర్ జగదీప్ ఆధ్వర్యంలో ఆర్ ఎక్సర్ట్ టెలిమెడిసిన్ డిజిటల్ ఈ–క్లినిక్ ద్వారా శ్రీ బాలాజీ హాస్పిటల్ లో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించి, నిపుణుల వైద్య సలహాలు అందించబడినవి.ఈ సందర్భంగా ఆర్ ఎక్సర్ట్ రీజినల్ హెడ్ వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను చేరువ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇకపై ఆరోగ్య సమస్యల కోసం నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఆర్ ఎక్సర్ట్ టెలిమెడిసిన్ సేవల ద్వారా ప్రముఖ నిపుణుల కన్సల్టేషన్ సేవలు స్థానికంగా అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా హాజరై సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలకు నిర్వాహకులు మొగిలిపాలెం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి లేదంటే ఉద్యమమే




**గజ్వేల్ ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి** హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇచ్చి హెల్త్ పాలసీ అమలు చేయాలని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హెల్త్ కార్డును, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం టీయూడబ్ల్యూ జే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి కాక ముందే, ఉద్యమ సమయంలో తను జర్నలిస్టులకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డును జి ఓ 64 రూపంలో తీసుకువచ్చి కార్డులు ఇచ్చి అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో చెల్లుబాటు అయ్యేలా అమలు చేశారని అల్లం నారాయణ చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం హాయంలో జర్నలిస్టులకు ఇచ్చిన క్యాష్ లెస్ హెల్త్ కార్డు వల్ల జర్నలిస్టులకు కోట్లాది రూపాయల వైద్య సహాయం అందిందని ఆయన గుర్తు చేశారు. అదే కార్డు ఇప్పటి వరకు నిమ్స్ వంటి హాస్పిటల్స్ లో చెల్లుతుందని అన్నారు. నిన్న కేబినెట్ మీటింగ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు స్కీమ్ లో జర్నలిస్టుల విషయం లేక పోవడం అత్యంత బాధాకరం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు గత ప్రభుత్వం కంటే మెరుగైన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా జర్నలిస్టులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని అన్నారు. కొత్తగా ఏమీ ఇవ్వకపోగా, ఉన్న అక్రెడిటేషన్ కార్డులలో కోత విధించడం, ఉన్న హెల్త్ కార్డును కూడా తీసివేయడం అత్యంత శోచనీయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులు కనబడం లేదా? అని ప్రశ్నించారు. అసలు మీ దృష్టిలో జర్నలిస్టులు ఉన్నట్టా...? లేనట్టా....? అని అల్లం నారాయణ ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డును అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈ హెచ్ ఎస్ మాదిరిగా ఇప్పటికే ఉన్న జె హెచ్ ఎస్ ను కూడా కొనసాగించాలన్నారు. ఈ మీడియా సమావేశంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి పి.యోగనంద్, హైదరాబాద్ నగర ఇంచార్జ్ యార నవీన్ కుమార్, టీయూ డబ్ల్యూ జే నగర కోశాధికారి బాపు రావు, కేబుల్ చానెల్స్ జర్నలిస్టుల జేఏసీ నేత కడకంచి వెంకటేష్, టీయూ డబ్ల్యూ జే నేత లాయక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26 : (మన వార్తా ప్రతినిధి)**పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచాలని, రానున్న 20, రోజుల్లో పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యాలయంలో విద్యార్థులు సంఖ్య, ఎన్ని తరగతి గదులు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి అనంతరం పదో తరగతి విద్యార్థుల క్లాసు రూమ్ కు వెళ్లి వారితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకమని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకొని, ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.హౌఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బొప్పాపూర్ గ్రామంలో మంద స్వరూప ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ పరిశీలించి, లబ్దిదారుతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిందా అని ఆరా తీశారు. మూడు విడుతల్లో కలిపి తనకు మొత్తం రూ. నాలుగు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ దృష్టికి మంద స్వరూప తీసుకువెళ్లారు. మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారుకు కలెక్టర్ సూచించారు. తుది దశ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, హౌసింగ్ డీఈ ముజఫర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణరావు, ఎంఈఓ, ఏఈలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారుహౌ

## డి ఎం డబ్ల్యు ఓ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్ కె సాహెబ్




**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 26 : మన వార్త ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ భారతి మేడం ను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్ కె సాహెబ్ స్థానిక మైనార్టీ నాయకులతో గురువారం కలిశారు, రంజాన్ మాసం లో ప్రభుత్వం చే నిర్వహించబడే ఇఫ్తార్ విందును జిల్లా కేంద్రం జమ మాజీద్ లో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం తో పాటు రాచర్ల బొప్పాపూర్ జమ మాజీద్ గంభీరావపేట మండల కేంద్రం తో పాటు లింగన్నపేట గ్రామం ముస్తాబాద్ మండల కేంద్రం లో ప్రభత్వం నుండి నిదులు మంజూరు ఇప్పించాలని కోరారు, ఈ కార్యక్రమం లో సయ్యద్ జహంగీర్ హైమద్ గౌస్ సర్దార్ హమీద్ తదితరులు పాల్గొన్నారు

## అగస్త్య ఫౌండేషన్ వారిచే పేపర్ ట్రానిక్స కిట్స్ అందజేత



**గంభీరావుపేట మండలం ఫిబ్రవరి :26 (మన వార్తా ప్రతినిధి)** నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట, విద్యార్థులకు వందమంది విద్యార్థులకు అగస్త్య ఫౌండేషన్ వారిచే పేపర్ ట్రానిక్స్ కిట్స్ ( సర్క్యూట్స్ బ్యాటరీస్ మొదలగునవి కలిగి ఉన్న ) సుమారు ఒక్కొక్కటి 500, రూపాయలు విలువచేసే 100 కిట్లు అందజేయడం జరిగిందని, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బోయన్న గారి నారాయణ, తెలియజేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ 50000, వేల రూపాయలు విలువగల కిట్లను అందజేయడం ద్వారా పిల్లలకు ప్రాజెక్టుల రూపకల్పనలో ఈ కిట్లు ఉపయోగపడతాయని పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందించడానికి చాలా తోడ్పడతాయని పాఠశాల పక్షాన అగస్త్య ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్స్ ఉల్లెందుల నందిని, గౌర్రె మేఘన, ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ మారేపల్లి రాజు గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ, జడల విజయ శ్రీ, లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## భాగ్యనగర్ కాలనీలో 13 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**–స్థానికులకు ఉపశమనం డ్రైనేజ్ సమస్యతో నిలిచిన పనులు మళ్లీ ప్రారంభం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 26:** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం పరిధి లోని భాగ్యనగర్



కాలనీలో 13 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు ఇకపై వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.స్థానిక కాలనీలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల రోడ్డు పనులు గతంలో నిలిచిపోయాయి. అయితే నిరంతర ప్రయత్నాలు, సంబంధిత అధికారులతో కొనసాగించిన ఫాలోఅప్ ఫలితంగా ఈ పనులు ప్రారంభమయ్యాయని నాయకులు పేర్కొన్నారు. సీసీ రోడ్డు పూర్తయితే కాలనీవాసులకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్డబ్ల్యూఏ) సభ్యులు ఆర్. మల్లారెడ్డి, పి. సాయి రెడ్డి, రవి, శివ, సుధాకర్ రెడ్డి, మహేందర్ రాజు, రామయ్య, సునీత, స్వప్న, శిరీష, రాజిత, కావ్య, విజయిత తదితరులు పాల్గొన్నారు.అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీశైలం యాదవ్, నవీన్, వెంకటేష్, లడ్డూ రెడ్డి, దేవా, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, రాజేందర్ యాదవ్, స్వామి, సుదీప్ రెడ్డి, రహ్మాన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 & 191 ఇన్‌చార్జ్ రాజ్ జెతేందర్ నాథ్ మాట్లాడుతూ,కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రజలకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి చేయడం మా లక్ష్యం అని పేర్కొన్నారు.సీసీ రోడ్డు పనులు త్వరలోనే పూర్తవుతాయని, భవిష్యత్తులో కూడా కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## అక్రమనకు గురవుతున్న చెరువులను కాపాడండి...

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి)** అక్రమనకు గురవుతున్న చెరువులను కుంటలను కాపాడాలని గురువారం కాజాపూర్ రైతులు తాసిల్దార్ మాలతికి వినతి పత్రాన్నిఅందజేశారు మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామ శివారులోని స్టీల్ పరిశ్రమ యజమాన్యం గ్రామ శివారులోని కుంటల్లో చెరువులో మట్టి తో పాటు డస్ట్ నింపి ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు కుంటల కట్టు కాల్వలను అలుగులను ధ్వంసం చేశారని తెలిపారు అంజిరెడ్డి చెరువు పత్రేనుకుంటా జేజేలుకుంట మహమ్మదీలకుంట లంబడోని కుంటలలో మట్టి డస్ట్ నింపారని ఫిర్యాదులో తెలిపారు ఇట్టి విషయాన్ని పరిశ్రమ యజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు పరిశ్రమ నుండి విపరీతంగా క్యాల్షియం వెదజల్లుతుందన్నారు అక్రమనకు గురవుతున్న చెరువులను కుంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్బర్, వినయ్ గౌడ్, స్వామి, రైతులు ఉన్నారు

## యాదమ్మనగర్ బస్తీలో డ్రైనేజ్ రీమోడలింగ్‌కు వినతిపత్రం

**–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను కలిసిన బస్తీవాసులు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 26 మన వార్త:** అల్వాల్ సర్కిల్ లోని యాదమ్మనగర్ బస్తీలో సంవత్సరాలుగా కొనసాగుతున్న



డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతూ బస్తీవాసులు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బస్తీలో ఉన్న పాత డ్రైనేజ్ లైన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపైకి పొంగి పొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వివరించారు. ఇళ్ల ముందు మురుగు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల సమస్యలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ సునీల్‌ను కలిసి బస్తీలో డ్రైనేజ్ రీమోడలింగ్ పనులు తక్షణమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించి, భవిష్యత్తులో మురుగు సమస్యలు రాకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పాల్గొని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా డ్రైనేజ్ సమస్యను అత్యవసరంగా పరిగణించాలి. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు.అలాగే బస్తీవాసులు వెంకటస్వామి, స్వామి, విజయశేఖర్, నర్సింహ, బాలకృష్ణ, నాగరాజ్ తదితరులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల నుంచి సానుకూల స్పందన లభించిందని, త్వరలోనే స్థల పరిశీలన చేసి అవసరమైన చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.యాదమ్మనగర్ బస్తీలో డ్రైనేజ్ రీమోడలింగ్ పనులు ప్రారంభమైతే మురుగు సమస్యలకు ముగింపు పలుకుతూ, ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించబడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా తల్లి పిల్లల సేఫ్ హాస్పిటల్ ప్రారంభోత్సవం


**–పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చి మొక్క నాటిన నిర్వాహకులు...**

**మధిర ఫిబ్రవరి 26( మన వార్త )** మధిర లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సేఫ్ తల్లి పిల్లల



హాస్పిటల్‌లి ను సీనియర్ వైద్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. వాసిరెడ్డి రామనాథం మరియు మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు. వైద్యం కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా మధిర లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలతో సాఫీ తల్లి పిల్లల హాస్పిటల్ ప్రారంభించాం అని నిర్వాహకులు డా. కంచేటి సాయి కిషోర్ ఎండి పెడిట్రిక్స్ డా. మండవ తేజస్వి ఎమ్ స్ తెలిపారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులు కు వైద్యం, చిన్నపిల్లలకు ఎన్ ఐ సి యు సెటప్ తో వెంటిలేటర్ సపోర్ట్ ట్రీట్మెంట్ అందుబాటులో కలదు అని, చిన్న పిల్లల్లో వచ్చే అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించబడుతుంది అని తెలిపారు. అంతేకాకుండా స్త్రీల అన్ని సమస్యలకు మరియు గర్భిణి స్త్రీలకు వైద్యం, స్త్రీ ప్రసూతి, సాధారణ మరియు లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్లు చేయబడును అని తెలిపారు. దీర్ఘకాలంగా సంతానం అందని వారికి సరైన వైద్యం అందించబడుతుంది అని తెలిపారు.సాధారణ కాన్పులు చేయడం మా మొదటి ప్రాధాన్యత" అని, ఈ వైద్య సౌకర్యాలను మధిర పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం డా. రామనాథం గారి చేతుల మీదుగా మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్స్, వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, మీడియా మిత్రులు మరియు పలువురు వైద్యులు పాల్గొన్నారు...

## అదుపుతప్పి లారీ బోల్తా డ్రైవర్ నితిలేష్ మృతి, క్లీనర్ అజిత్ కుమార్ కు గాయాలు



**చేగుంట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో అదుపుతప్పి లారీ బోల్తా పడ్డ సంఘటన చోటుచేసుకుంది విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు, హైదరాబాద్ నుండి చిన్న శంకరంపేట మండలంలోని ఓ పరిశ్రమకు స్క్రాప్ లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రాణాలు రక్షించుకునేందుకు డ్రైవర్ క్లీనర్ లారీలో నుండి కిందికి దూకుతున్న సమయంలో క్లీనర్ కు స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవర్ లారీ వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్రేన్ సహకారంతో లారీని తొలగించి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు, ఈ సందర్భంగా రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి చిన్న శంకరంపేట మండలానికి పాత ఇనుప సామానుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో లారీ డ్రైవర్ నితిలేష్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని అజిత్ కుమార్ గాయాలతో బయటపడడం జరిగిందని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు, బంధువులు రాగానే వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 3 గురికి 30,000/- రూపాయల జరిమానా




**గజ్వేల్ ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ సీ. మనివీర్, గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (03) గురికి 30,000/- రూపాయల జరిమానా విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ యం. మురళి, మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత



**మధిర ఫిబ్రవరి26( మన వార్త)** వైద్య మరియు ఆరోగ్య శాఖ,జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వి సుబ్బారావు ఆదేశాల మేరకు మధిర మండలం, ఖమ్మంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ బట్ట అంజన్ బాబు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు డిజిటల్ ఎక్రే ద్వారా నిర్ధారించడం జరిగింది ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు అయినా వారానికి మించిన దగ్గు , ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం జ్వరం రావడం చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెమడ పరీక్ష , లేదా ఎక్రే పరీక్షలు చేయించుకోవాలని, క్షయ అంటువ్యాధి కనుక ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి క్షయ వ్యాధి రహిత ఖమ్మంపాడుగా కృషిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్వి రాజ్ నాయక్, సీనియర్ చికిత్స పర్యవేక్షకులు సందీప్, శివ, ఉపేందర్, ఉప సర్పంచ్ ఉషారాణి గ్రామ కార్యదర్శి అర్చన, టీబి నోడల్ పర్సన్ కొండయ్య,హెచ్.వి సుబ్బలక్ష్మి, సిహెచ్ఓ వడ్లమూడి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు ముప్వ వెంకయ్య బాబు, ఆశా కార్యకర్తలు నాగూర్ బి, విజయ, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఐకెపి అంగన్వాడి తదితర సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వైద్యశాలల ఆకస్మిక తనిఖీ



**రామాయంపేట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి )** ఆరోగ్య మెదక్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా విస్తృత తనిఖీలు ప్రజా ఆరోగ్య వ్యవస్థను మరింత పటిష్ట పరిచే లక్ష్యంగా ముందుకు సిబ్బంది సమయపాలన , రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ఆస్పత్రి పనితీరు పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు,జిల్లాలో మెరుగైన వైద్యం జిల్లాలోని పేద ప్రజలకు మరింత ఉచిత, నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు, అర్ధరాత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వైద్యశాలలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు చేశారు,రాత్రి 12 గంటల సమయంలో రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు అర్ధరాత్రి 12 గంటల సమయంలో రామాయశీపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించగా నైట్ డ్యూటీ లో ఉండాల్సిన డాక్టర్లు, నర్సులు పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ఎమర్జెన్సీ కేసుల వివరాలు, ఆస్పత్రి పనితీరు సుదీర్ఘంగా పరిశీలించారు ఆస్పత్రి సిబ్బంది ఉ ఒడటం సంతృప్తి వ్యక్తం చేశారు, విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఉన్నారా లేరా అని ఆరా తీశారు. అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలో వైద్య శాలలో డాక్టర్, స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది అందరూ జిల్లాలో వైద్య సేవలు గతంలో కంటే చాలా మెరుగైనవని సంతోషం వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో ,సెలవు రోజుల్లో,పండుగ పూట కూడా ఎప్పుడూ ఆకస్మిక తనిఖీ చేసిన కూడా ఆరోజు విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది విధుల్లో ఉ ఒడడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తి తో ఇంకా మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఇల్లు లేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు



**కల్వకుర్తి ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తిమున్సిపాలిటీలోని12వార్డులలోశాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతోమంజూరైనఇందిరమ్మఇళ్లకు మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ టెంకాయలు కొట్టి పూజ చేశారు. ఈ సందర్బంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇప్పించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 12వ వార్డులో ఇల్లు లేని నిరుపేదకు ఇల్లు మంజూరు చేయించడమే కాక శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన అన్నారు. 12వ వార్డు కౌన్సిలర్ మిరియాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ పర్సన్ బృంగి రత్న మాల ఆనంద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులురాజేష్,క్రాంతి,కార్తీక్ వార్డు ఆఫీసర్ శివ తదితరులు ఉన్నారులి

## మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుంది



**–వైరా ఏసీపీ సారంగపాణి....**

**మధిర ఫిబ్రవరి 26( మన వార్త)** రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్–2026" (ఫేజ్–2) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఏసీపి వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు,కుటుంబాలపై పడే ప్రభావం,చట్టపరమైన చర్యలు, ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కి చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ వాడకం, సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ నివారించాలన్నారు. ఎల్లప్పుడూ ఎడమ వైపున ఉంటూ, జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు , ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన దీప్లా రాథోడ్...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల విద్యాశాఖ అధికారి బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు ప్రస్తుతం చిన్న శంకరం పేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయునిగా ఉన్న ఆయన ఎంఈఓ గా పదోన్నతి పొందడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# సి ఎన్ జి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



**పెబ్బేరు.ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండలం రంగాపురం కృష్ణా నది సమీపంలో పెట్రోల్, డీజిల్‌తో పాటు సిఎన్‌జి గ్యాస్ అందుబాటులోకి వచ్చింది. భారత్ పెట్రోలియం లో భాగంగా మెగా గ్యాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్‌ను పెట్రోల్ బంక్ ల జిల్లా అధ్యక్షుడు. ఎస్ఎస్ ఎంట్రప్రెజెస్ పెట్రోల్ బంక్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి మెగా గ్యాస్ కంపెనీ మేనేజర్ వికాస్ తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిఎన్‌జి వాహనాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే నేషనల్ హైవే పైన దీని వినియోగంపై అవగాహన కలిగిఉండాలని ఆటోడ్రైవర్ల వాహన యజమానులకు సూచించారు. కార్యక్రమములో కంపెనీ అధికారులు వాహన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**శ్రీరంగాపురం ఫిబ్రవరి 26 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానీపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణ సమీపం నందు భవిత సెంటర్ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సుజాత రాజశేఖర్ శంకుస్థాపన చేశారు. ఈ భవిత భవన నిర్మాణానికి 8 లక్షల రూపాయలు మంజురయ్యాయని సర్పంచు పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని వారు సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పడతామని గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి,ఉపాధ్యాయులు నరేష్,ఉప సర్పంచ్ భరత్ కుమార్,వార్డు మెంబర్ రాముడు,తిరుపతయ్య,కురుమయ్య,శేఖర్,వీరబ్రహ్మం,హరీష్,భాస్కర్,కిషోర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నూతన జిల్లా కలెక్టర్ గా అనురాగ్ జయంతి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26** 2015 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన అనురాగ్ జయంతి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనురాగ్ జయంతి గతంలో భోధన్ , ఖమ్మం జిల్లాలో సబ్ కలెక్టర్ గా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా , జిహెచ్ఎంసి పరిధిలో ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ గా పని చేశారు , ప్రస్తుతం జిహెచ్ఎంసి రాజేంద్ర నగర్ లో జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న అనురాగ్ జయంతి బదిలీ పై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. విద్యా , వైద్య రంగాలతో పాటు అభివృద్ధి , సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమగ్ర అభివృద్ధి దిశ గా జిల్లా ముందుకు సాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

## రామచంద్ర పల్లి తండా ప్రాథమిక పాఠశాల సందర్శించిన వి డి సి చైర్మన్ మలవత్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 26** సిరికొండ మండలం జంగిల్ ఓడి తండా గ్రామపంచాయతీ పరిధిలో రామచంద్ర పల్లి తండా ప్రాథమిక పాఠశాల సందర్శించి పిల్లలకు అందుతున్న విద్యా గురించి ఉపాధ్యాయురాలు శ్రీ విద్యా అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటర్ ప్రాబ్లం ఉంది అంటే త్వరలో ప్రాబ్లం క్లియర్ చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. భూక్య గంగాధర్ తండా వీడిసి చైర్మన్ మాలవత్ రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభం



**శ్రీరంగాపురం ఫిబ్రవరి 26 : (మన వార్త ప్రతినిధి)** ఉత్తర శ్రీరంగంగా ప్రసిద్ధిగాంచిన శ్రీరంగాపురం రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయని ఆలయ ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భాగంగా రంగనాథ స్వామికి వారం రోజులపాటు వివిధ రకాల సేవలు ఉంటాయని,పాల్గుణ పౌర్ణమి రోజు స్వామివారికి అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవిందాచార్యులు,కన్నయాచార్యులు,కిట్టుస్వామి మరియు ఆలయ సిబ్బంది మహేష్,శేఖర్ రాజు,రంగస్వామి,కృష్ణయ్య,గోపాల్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26** ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు. గురువారం రోజు భువనగిరిలోని టైమ్స్ కళాశాల , భువనగిరిలోని శ్రీ చైతన్య కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయా అనే అంశంపై అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ , విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు , భద్రతా ఏర్పాట్లు , ప్రశ్నాపత్రాల పంపిణీ విధానం తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరు , తాగునీరు , విద్యుత్ , కూర్చునే ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఇన్విజిలేటర్లు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని , ఎలాంటి మాల్ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం పరీక్షలను నిర్వహించాలని , విద్యార్థులందరూ ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ జీహెచ్ఎంసీ సర్కిల్‌లో దోమల బెడద తీవ్రం

**–కాలనీల్లో జాడలేని ఫాగింగ్ ప్రజల ఆరోగ్యంపై ముప్పు.....**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఫిబ్రవరి 26 మన వార్త :**అల్వాల్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో మోతుకులకుంట, కొత్తచెరువు,చిన్న రాయుని, చెరువులో గుర్రపు డెక్క తీయడంతో దగ్గర్లో ఉన్న కాలనీలలో దోమల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను భయాందోళనలకు




గురిచేస్తోంది. పలు కాలనీల్లో రాత్రి వేళల్లో దోమల దాడి తీవ్రంగా ఉండటంతో ప్రజలు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే దోమల నియంత్రణకు చేపట్టాల్సిన ఫాగింగ్ కార్యక్రమం మాత్రం జాడలేకుండా పోయిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, కాలనీల్లో డ్రైనేజ్ నీరు నిల్వ ఉండటం, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, నిర్మాణ ప్రదేశాల్లో నీటి నిల్వలు ఏర్పడటం వల్ల దోమల పెరుగుదల అధికమైంది. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో దోమలు గుంపులుగా విరుచుకుపడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, క్రమబద్ధమైన ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల ఒకసారి మాత్రమే ఫాగింగ్ చేసి ఆగిపోతున్నారని, అది కూడా సమగ్రంగా కాకుండా ప్రధాన రహదారులకే పరిమితమవుతోందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దోమల నియంత్రణ చర్యలు అత్యవసరంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయినప్పటికీ కాలనీల్లో యాంటీ లార్వా స్ప్రే, ఫాగింగ్, చెత్త తొలగింపు వంటి చర్యలు సక్రమంగా అమలు కావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి. ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే తాత్కాలికంగా చర్యలు తీసుకుంటారు. శాశ్వత పరిష్కారం కోసం ఎలాంటి ప్రణాళిక ఉ ఒడడం లేదు అని పలువురు కాలనీవాసులు తెలిపారు. రాత్రి వేళల్లో ఇంటి బయట కూర్చోవడం కూడా కష్టమైందని, పిల్లలు బయట ఆడుకోలేని పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రధాన డిమాండ్లు ప్రతి కాలనీలో వారానికి కనీసం రెండు సార్లు ఫాగింగ్ నిర్వహించాలి,డ్రైనేజ్ లైన్లను శుభ్రపరచి నిల్వ నీరు తొలగించాలి,ఖాళీ స్థలాల్లో చెత్త తొలగించి శానిటేషన్ చర్యలు చేపట్టాలి,ఆరోగ్య శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అల్వాల్ సర్కిల్ పరిధిలో దోమల సమస్యను తక్షణమే నియంత్రించకపోతే పరిస్థితి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం రక్షించడం స్థానిక సంస్థల బాధ్యత అని గుర్తించి జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా? లేక ప్రజలు దోమల బెడదతోనే జీవించాల్సి వస్తుందా? అన్నది ప్రశ్నగా మారింది.

## ప్రకృతి రక్షించుకుందాం,. వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం.,రాజ్యాంగాన్ని కాపాడుకుందాం...

**–ప్రజాకవి జయరాజు,విజ్ఞాన దర్శిని వ్యవస్థాప అధ్యక్షులు రమేష్ పిలుపు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26** వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు , విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియ జేసినారు. గురువారం రోజు ప్రకృతి రక్షించుకుందాం మనే నినాదంతో



విజ్ఞాన దర్శిని , నెహ్రూ సెంటర్ , నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు , మేధావులు , అభ్యుదయవాదులు , రచయితలు , అంబేద్కర్ వాదులు , ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు , రమేష్ మాట్లాడుతూ సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈరోజు రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు. యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చు కోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు , భూమి , పకృతి , సంపద కుందే హక్కును రాజ్యాంగాన్ని కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి పెట్టడానికి మూఢ త్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య , బర్రె సుదర్శన్ , సామ మల్లారెడ్డి , శ్రీనివాస చారి , జిట్ట భాస్కర్ రెడ్డి , కొడారి వెంకటేష్ , భాస్కర్ నాయక్ , రాజేష్ నాయక్ , కొండమడుగు నరసింహ , మాటూరు బాలరాజు , దాసరి పాండు , మాయ కృష్ణ , లావుడియా రాజు , బొల్లు యాదగిరి , గడ్డం వెంకటేష్ , ఈర్ల పల్లి ముత్యాలు , వనం ఉపేందర్ , గంధమల్ల మాతయ్య , సిహెచ్. లక్ష్మి , కొండమడుగు నాగమణి , రాహుల్ , బాలయ్య , మల్లేష్ , అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సహకారం అందించిన సర్పంచ్




**జహీరాబాద్, ఫిబ్రవరి 26 (మన వార్త):** గ్రామ ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు జాడీ మల్కాపూర్ సర్పంచ్ రాజు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండల జాడీ మల్కాపూర్ గ్రామ చాకలి స్వరూప భర్త మల్లేష్ కూతురు వివాహం సంబంధం కుదిరింది. వివాహ ఖర్చులో భాగంగా తన వంతు సహకారంగా ఆడపడుచు వివాహానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏజాజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ లు భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుర్మి శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఎంకోజీ, బాగన్న, గోవింద్ రెడ్డి, వార్డు సభ్యులు కుర్మి రాములు, బి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్...



**రామాయంపేట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని గోల్పర్తి గ్రామానికి చెందిన బెస్త రాములు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు పదవులు లేకున్నా పేదవారికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించేవాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజ్ తో పాటు యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రమ్మ ఇల్లుకు గృహ ప్రవేశ రిబ్బన్ కటింగ్ చేసిన సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి



**కల్వకుర్తి ఫిబ్రవరి 26 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసి రిబ్బన కట్ చేసిన సీ.ఎం.సోదరులుఎనుములతిరుపతిరెడ్డి ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,అచ్చంపేట ఎంఎల్ఎ వంశీకృష్ణ, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ ,తహసిల్దార్ కార్తీక్ కుమార్ ,ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి ,జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ,ఉప సర్పంచ్ బసన్మోని శ్రీను ముదిరాజ్ వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు ,ఇంటి యజమాని రాంపూర్ శ్రీను దంపతులను శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంద్రమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారుడ

## చున్నితో ఉరివేసుకొని వివాహిత మహిళ ఆత్మహత్య...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలో జాల శ్రీలత (30)అనే వివాహిత మహిళ తన ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతూరు గ్రామానికి చెందిన సుంకరి సిద్దయ్య తన కూతురు శ్రీలతను 9 సంవత్సరాల క్రితం చిన్న శంకరంపేట గ్రామానికి చెందిన జాల సునీల్ కు ఇచ్చి వివాహం జరిపించారు, వారికి ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు, నేడు మధ్యాహ్నం శ్రీలత వారి ఇంట్లో చున్ని తో ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని మృతురాలి తండ్రి సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజును సన్మానించిన మన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దెబ్బటి ప్రవీణ్



**వేములవాడ ఫిబ్రవరి 26 (మన వార్త )** వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును మన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దెబ్బటి ప్రవీణ్ సన్మానం చేశారు. వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్



**–శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు...**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి –26 (మన వార్త )**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ గారిని కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి



**ఎల్లారెడ్డి పేట, ఫిబ్రవరి – 26 (మన వార్త )**పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచాలని, రానున్న 20 రోజుల్లో పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యాలయంలో విద్యార్థులు సంఖ్య, ఎన్ని తరగతి గదులు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి అనంతరం పదో తరగతి విద్యార్థుల క్లాసు రూమ్ కు వెళ్లి వారితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకమని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకొని, ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బొప్పాపూర్ గ్రామంలో మంద స్వరూప ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ పరిశీలించి, లబ్దిదారుతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిందా అని ఆరా తీశారు. మూడు విడుతల్లో కలిపి తనకు మొత్తం రూ. నాలుగు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ దృష్టికి మంద స్వరూప తీసుకువెళ్లారు. మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారుకు కలెక్టర్ సూచించారు.కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, హౌసింగ్ డీఈ ముజఫర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణరావు, ఎంఈఓ, ఏఈలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారుహొ

## రోడ్డు భద్రతపై అవగాహనకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం..

**–మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకే ముప్పు: ఎస్సై సిరిసిల్ల అశోక్..**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 26 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం ఎస్సై సిరిసిల్ల



అశోక్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించకపోవడం,ట్రిపుల్ రైడింగ్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం,అతివేగంగా వాహనాలు నడపడం,మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీకాంత్,గంగరాజు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం తో పంటకు లాభం..



**ఇల్లందకుంట,ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**గ్రామ నవ నిర్మాణ సమితి కృషివిజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో ప్రకృతివ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామంలో బయో రీసెర్చ్ సెంటర్ రైతు గూడా కనకయ్య,జమ్మికుంట మరియు సైదాపూర్ సెక్టర్ల ఇన్చార్జ్ మురళీధర్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంలో వచ్చే మోగిపురుగు, పచ్చపురుగు, తెగుల్లు, తాటిఆకుతెగుళ్లు, అగ్గితెగులు, పాముపొడ తెగుళ్ళ, ఎలా నివారించుకోవాలో రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నీమాస్త్రం, జీవామృతం, పుల్లటి మజ్జిగ వాటి యొక్క ఉపయోగాలు పనిచేసే విధానం గురించి రైతులకు వివరించారు. ప్రత్యక్షంగా రైతులచే అగ్నిఅస్త్రం తయారుచేసి రైతులకు చూపించారు.తక్కువ ఖర్చు తో పురుగులు మరియు తెగుళ్లను ఎలా అరికట్టాలో రైతులకు క్లుప్తం గా వివరించారు.భూమి ఆరోగ్యం మరియు మానవాళి ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలేటర్స్ ఆకేంద్ర, మమత, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలి..




**జమ్మికుంట, ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**విద్యార్థులు చదువుతోపాటు సాఫ్ట్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రాజేంద్రం అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన టాస్క్ (తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్) నాంది సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మహేంద్రా ప్రైడ్ క్లాస్ రూమ్ సాఫ్ట్ స్కిల్స్ పై మూడు రోజుల శిక్షణ తరగతుల గురువారం ప్రారంభమైయ్యాయి.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏరంగంలోనైనా విజయం సాధించడానికి సాఫ్ట్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. శిక్ష తరగతులు నిర్వహించడానికి నాంది ఫౌండేషన్ నుండి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ చిరంజీవి వచ్చారని విద్యార్థులు ఈ శిక్షణా తరగతులకు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాయకులు సీ రాజ్ కుమార్ , డా.కె.మాధవి మాట్లిడుతూ ఉద్యోగాలు సాధించటంలో సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యత గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ కేసీ కో–ఆర్డినేటర్ కె. ఉమా కిరణ్ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందడంలో సాఫ్ట్ స్కిల్స్ ప్రధాన పాత్ర వహిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కే సీ మెంటర్ శ్రీకాంత్ ,అధ్యాపకులు డా. శ్యామల,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఇ.రవి, మమత, సాయికుమార్, ప్రశాంత్ , డాక్టర్ రవిప్రకాష్ , డాక్టర్ సుష్మా , అరుణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీవారికి ఘనంగా తిరుప్పావడ సేవ...

**–కమనీయం కడు రమనీయం స్వర్ణగిరీశున్నీ కళ్యాణ మహోత్సవం...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం రోజు నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖి లాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీవారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26 (మన వార్త )**ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్ సాగు, ఫెర్టిలైజర్ యాప్, వ్యవసాయ యాంత్రీకీకరణ, రైతుల వివరాల నమోదు, క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలో క్రాప్ బుకింగ్ కోసం ఏఈఓలకు సహాయం అందించేందుకు 165 మంది వాలంటీర్లను నియమిం చామని కలెక్టర్ దృష్టికి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రాప్ బుకింగ్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని అందరు రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. చనిపోయిన, డబుల్ ఎంట్రీ వివరాలు జాబితాలో లేకుండా పకడ్బందిగా చేయాలని స్పష్టం చేశారు. ఏవోలు, ఏఈవోలు సంయుక్తంగా ఈ ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకీకరణ కింద జిల్లాకు మంజూరు అయిన పరికరాలకు రైతులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, రైతులకు అందుతున్న సేవలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష చేశారు. ప్రతి ఎరువుల షాప్, పీఏసీఎస్, ప్రైవేట్ షాప్స్ వద్ద హెల్ప్ డెస్క్, సహాయకులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు పెంచాలి జిల్లాలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి, లాభాలు తదితర అంశాలు వివరించి సాగు విస్తీర్ణం పెంచేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. త్వరలో 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నేరుగా కలిసి మాట్లాడాలని, వారిని క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి ఏవో, ఏఈవో 10 ఎకరాల చొప్పున ఆయిల్ పామ్ సాగు కు డీడీలు రైతులు చెల్లించేలా చూడాలని సూచించారు. రైతు వేదికల్లో కనీస వసతులు కల్పించాలని జడ్పీ సీఈవో వినోద్ కుమార్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు తదితరులు ఉన్నారు.

# కన్నీటి వేళలో కౌన్సిలర్ చేయూత



**వేములవాడ ఫిబ్రవరి 26 (మన వార్త )**వేములవాడ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన తిప్పర్తి మాధవచారి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. అద్దె ఇంట్లో నివసిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మాధవచారి ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషాద సమయంలో 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి వైకుంఠధామంలో బస ఏర్పాట్లు చేయించారు. అంతేకాక, లయన్స్ క్లబ్ నిర్వాహకులతో సంప్రదించి స్వయంగా దగ్గరుండి ఫ్రీజర్ బాక్స్‌ను కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. గురువారం జరిగిన అంత్యక్రియల ఏర్పాట్లన్నీ స్వయంగా పర్యవేక్షిస్తూ, దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం విశేషం. తిప్పర్తి ఎల్లవ్వకు సుమారు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, భోజన సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ, "నా వార్డు ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తాను" అని తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలిచిన ఈ సహాయం పట్ల స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో ప్రజల పక్కన నిలిచిన వాడే నిజమైన నాయకుడని అభినందించారు.

# రహదారి భద్రతలో డ్రైవర్ కంటి చూపు కీలకం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 26( మన వార్త ప్రతినిధి):**కంటి చూపు సక్రమంగా ఉంటేనే ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపగలరు అని కరీంనగర్ సిపి గౌస్ ఆలం అన్నారు. గురువారం కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆధ్వర్యంలో జమ్మికుంట వినాయక ఫంక్షన్ హాల్ లో మోటారు వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వాహనం నడుపుతున్నప్పుడు కంటి చూపు చాలా ముఖ్యం, కంటి చూపు బాగా లేకపోతే, రోడ్డుపై ఉన్న అన్ని విషయాలను స్పష్టంగా చూడలేరు, ప్రమాదాలకు దారితీయవచ్చు అని చెప్పారు. కంటి చూపు బాగా ఉంటే, రోడ్డుపై ఉన్న అన్ని విషయాలను వాహనాలు, పెడెస్ట్రియన్లు, సిగ్నల్స్ స్పష్టంగా చూడగలరు ప్రమాదాలను తగ్గిస్తుంది,సురక్షితంగా నడపవచ్చు అని అన్నారు. కంటి చూపు సరిగా లేకపోతే, అకస్మాత్తుగా ఏదైనా వస్తే దానిని గుర్తించలేరు ప్రమాదాలకు దారితీయవచ్చు అని చెప్పారు. వాహనదారులు వృత్తి రీత్యా రాత్రి సమయంలో కూడా వాహనాలను నడుపుతారు. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కాంతి కిరణాలతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేరు. దీనితో ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. కంటి చూపు సక్రమంగా ఉంటేనే ప్రమాదాలు జరగకుండా వాహనాలు సరిగా నడపగలరు,జాగ్రత్తగా వాహనాలు నడి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని సూచించారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంతో పాటు కంటి చూపును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని, స్పష్టమైన చూపు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడమే ఈ శిబిరం ఉద్దేశమని తెలిపారు. జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల్లోని ఆటో, క్యాబ్, లారీ, బస్సు మరియు ఇతర వాహన డ్రైవర్లందరూ దాదాపు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి ,జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ , హుజురాబాద్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, వెంకట్ ,లక్ష్మీనారాయణ, ఎస్సైలు శేఖర్ రెడ్డి , నాగరాజు,స్వాతి , సతీష్ కళాశాలల విద్యార్థులు,వాహనదారులు పాల్గొన్నారు.

# గుండె ఆరోగ్యానికి జీవనశైలే ప్రధాన రక్షణ



**డెస్క్,** పెరుగుతున్న గుండె జబ్బుల ఆందోళన నేటి కాలంలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసమతుల్య ఆహారం, వ్యాయామం లోపం, ఒత్తిడి, ధూమపానం వంటి కారణాలు గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు. యువతలో కూడా గుండె సమస్యలు కనిపిస్తున్నాయని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఆహారంలో జాగ్రత్తలు అవసరం అధిక కొవ్వు, ఉప్పు, వేయించిన పదార్థాలను తగ్గించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు, తక్కువ నూనెతో తయారైన ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొంటున్నారు. చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం అవసరమని చెబుతున్నారు. వ్యాయామం, మానసిక ప్రశాంతత కీలకం రోజుకు కనీసం ముప్పై నిమిషాలు నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. ఒత్తిడిని తగ్గించేందుకు యోగా, ధ్యానం వంటి పద్ధతులు ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. నిద్ర సరిపడా తీసుకోవడం కూడా గుండె ఆరోగ్యానికి అవసరమని చెబుతున్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబ చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యమని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కాలేయం శరీర శుద్ధికి కీలక అవయవం



**డెస్క్,** శరీరంలో ప్రధాన పాత్ర కాలేయం మన శరీరంలో అతిపెద్ద అంతర్గత అవయవంగా వైద్య నిపుణులు చెబుతున్నారు. రక్తాన్ని శుద్ధి చేయడం, పోషకాలను నిల్వ చేయడం, శరీరంలో ఉన్న హానికర పదార్థాలను తొలగించడం వంటి కీలక పనులు నిర్వహిస్తుందని పేర్కొంటున్నారు. జీర్ణక్రియలో కూడా కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. కాలేయ సమస్యలకు కారణాలు అధిక మద్యం సేవనం, అసమతుల్య ఆహారం, అధిక కొవ్వు పదార్థాల వినియోగం, వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయాన్ని ప్రభావితం చేస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఊబకాయం, మధుమేహం ఉన్నవారిలో కూడా కాలేయ సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రారంభ దశలో లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవచ్చని చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉంచేందుకు జాగ్రత్తల సమతుల్య ఆహారం తీసుకోవడం, తక్కువ నూనె, కొవ్వు పదార్థాలను తగ్గించడం అవసరమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మద్యం సేవనాన్ని పూర్తిగా మానుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు. పరీక్షలు, అవగాహన కీలకం కాలేయ పనితీరును పరీక్షించే రక్తపరీక్షలు అవసరమైతే చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. హెపటైటిస్ వంటి వ్యాధులకు టీకాలు తీసుకోవడం కూడా రక్షణగా ఉంటుందని పేర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో కాలేయాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## బంగారం పెరుగుదల వెండి భారీ ఎగసిపాటు




**హైదరాబాద్** పసిడి ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టి కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా ఏడో రోజూ బంగారం ధరలు ఎగబాకుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు, దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం వంటి కారణాలు ఈ ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పెట్టుబడిదారులు సురక్షిత మార్గంగా పసిడిని ఆశ్రయించడంతో డిమాండ్ పెరిగి ధరలు రికార్డు స్థాయిల దిశగా కదులుతున్నాయి. మరోవైపు గత రోజు తగ్గిన వెండి ధర ఒక్కరోజులోనే భారీగా ఎగసిపడటం గమనార్హం. పెళ్లిళ్ల కాలం ప్రారంభమవడంతో దేశీయంగా బంగారానికి డిమాండ్ మరింత పెరిగింది. కుటుంబాలు వివాహాల కోసం ముందుగానే కొనుగోళ్లు చేయడం, పెట్టుబడి దారులు భవిష్యత్తు భద్రత దృష్ట్యా పసిడిని ఎంచుకోవడం వంటి అంశాలు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. గత వారం రోజులుగా దేశీయ బంగారు మార్కెట్‌లో ధరలు నిరంతరంగా పెరుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సాధారణ వినియోగదారులు కొనుగోలు విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ఔన్సు ధర సుమారు 5,200 అమెరికా ద్రవ్య ప్రమాణాలకు పైగా కొనసాగుతోంది. అదే విధంగా వెండి ఔన్సు ధర 90 అమెరికా ద్రవ్య ప్రమాణాలను దాటింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొనడంతో విలువైన లోహాల వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ బంగారు మార్కెట్‌లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు ₹100 పెరిగి ₹1,48,400కు చేరుకుంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాములకు ₹110 పెరిగి ₹1,62,890 వద్ద కొనసాగుతోంది. ధరల పెరుగుదలతో కొనుగోలుదారులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెండి ధరలో కూడా భారీ మార్పు నమోదైంది. గత రోజు తగ్గిన వెండి ధర ఈరోజు ₹5,000 పెరిగి కిలో ధర ₹2,95,000కు చేరుకుంది. వెండి ఆభరణాలు, పరిశ్రమల అవసరాలు పెరగడం కూడా ఈ పెరుగుదలకు కారణమని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 26 ఉదయం నమోదైన ఈ ధరలు రోజులో మారే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రాంతాలవారీగా ధరల్లో తేడాలు ఉండవచ్చు. కాబట్టి కొనుగోలు ముందు స్థానిక మార్కెట్‌లో తాజా ధరలను తెలుసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఏప్రిల్ నుంచి కొత్త పెట్రోల్ నిబంధన





**హైదరాబాద్** దేశంలో పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా ఇరవై శాతం ఇథనాల్ కలిపిన ఇంధనం విక్రయాలను తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు పది శాతం ఇథనాల్ మిశ్రమం అమల్లో ఉండగా, ఇప్పుడు దాన్ని ఇరవై శాతానికి పెంచడం ద్వారా వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇంధనంలో ఇథనాల్ మిశ్రమం పెరగడం వల్ల కార్బన్ ఉద్గారాలు తగ్గి వాతావరణానికి మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. వాయు కాలుష్యం సుమారు ముప్పై శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇథనాల్‌ను చెరకు, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటల నుంచి తయారు చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశముంది. ఈ నిర్ణయం వల్ల దేశంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ఊతం లభించడంతో పాటు, ముడి చమురు దిగుమతులపై ఆధారపడే స్థితి కూడా కొంతవరకు తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. విదేశీ మారక ద్రవ్య వ్యయం తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని ఆర్థిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే ఇంధనంలో ఇథనాల్ శాతం పెరగడం వల్ల పాత వాహనాలపై ప్రభావం ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంజిన్ పనితీరులో మార్పులు తలెత్తకుండా ఉండేందుకు కనీసం తొంభై ఐదు ఆక్టేన్ స్థాయి కలిగిన నాణ్యమైన ఇంధనాన్ని సరఫరా చేయాలని ఆయిల్ సంస్థలకు ప్రభుత్వం సూచించింది. అధిక ఆక్టేన్ స్థాయి వల్ల ఇంధనం ఇంజిన్‌లో సమర్థవంతంగా మండడంతో పాటు 'నాకింగ్' సమస్యలు తగ్గుతాయని చెబుతున్నారు. అయినప్పటికీ రెండు వేల ఇరవై మూడు సంవత్సరానికి ముందు తయారైన వాహనాలలో రబ్బరు భాగాలు, పైపులు ఇథనాల్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని, మైలేజీ మూడు నుంచి ఏడు శాతం వరకు తగ్గే ప్రమాదం ఉందని వాహన నిపుణులు సూచిస్తున్నారు. రెండు వేల ఇరవై మూడు తర్వాత తయారైన ఆధునిక వాహనాలను ఇరవై శాతం ఇథనాల్ మిశ్రమాన్ని తట్టుకునే విధంగా రూపొందించారు. అందువల్ల కొత్త వాహనదారులకు పెద్దగా ఇబ్బందులు ఎదురుకావని అధికారులు చెబుతున్నారు. వాహన యజమానులు తమ వాహనం ఇరవై శాతం ఇథనాల్ మిశ్రమానికి అనుకూలమో కాదో యజమాని పుస్తకంలో సరిచూసుకోవాలని సూచిస్తున్నారు. మొత్తానికి ఈ పర్యావరణ హిత ఇంధన విధానం దేశానికి దీర్ఘకాలంలో మేలు చేయనున్నప్పటికీ, పాత వాహనదారులు నిర్వహణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్లు




**ముంబయి** దేశీయ ఈక్విటీ మార్కెట్లు గురువారం తీవ్ర హెచ్చుతగ్గుల మధ్య దాదాపు స్థిరంగానే ముగిశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి పైస్థాయిల వద్ద లాభాల స్వీకరణకు లోనవడంతో ఊపును కోల్పోయాయి. చివరికి జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు చెందిన నిఫ్టీ 50 స్వల్పంగా 14 పాయింట్లు పెరిగి 25,496 వద్ద స్థిరపడగా, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు చెందిన సెన్సెక్స్ 27 పాయింట్లు తగ్గి 82,248 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు వచ్చినప్పటికీ దేశీయంగా పెట్టుబడిదారుల జాగ్రత్త ధోరణి కారణంగా సూచీలు పరిమిత పరిధిలోనే కదలాడాయి. రంగాల వారీగా పరిశీలిస్తే ఔషధ మరియు ఆరోగ్య సంరక్షణ రంగాలు మంచి ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ ఆరోగ్య సంరక్షణ సూచీ ఒక శాతానికి పైగా లాభపడటం విశేషం. ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లలోనూ కొనుగోళు కనిపించాయి. మరోవైపు మీడియా, వినియోగ వస్తువుల రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా దర్శనమిచ్చింది. ప్రముఖ ఔషధ సంస్థ సన్ ఫార్మా, వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో నిలిచాయి. అయితే విద్యుత్ రంగ సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మరియు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు స్వల్ప నష్టాలతో ముగియడం మార్కెట్‌పై కొంత ప్రభావం చూపింది. విదేశీ మరియు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు కలిపి సుమారు 6,600 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొనుగోలు చేసినట్టు ప్రాథమిక గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ కొనుగోళ్లు మార్కెట్‌కు కొంత మద్దతు ఇచ్చాయి. సాంకేతిక విశ్లేషణ ప్రకారం నిఫ్టీకి 25,400 వద్ద బలమైన మద్దతు స్థాయి ఉందని, 25,700 స్థాయిని స్పష్టంగా దాటితేనే బలమైన పైదిశ ప్రయాణం ప్రారంభమయ్యే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం చిన్న, మధ్య తరహా షేర్లలో మిశ్రమ ధోరణి కొనసాగుతోందని, పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

## శామ్‌సంగ్ గెలాక్సీ 26 సిరీస్ లాంచ్



**హైదరాబాద్** అమెరికాలోని కాలిఫోర్నియా వేదికగా జరిగిన ప్రత్యేక ఆవిష్కరణ కార్యక్రమంలో దక్షిణ కొరియా దిగ్గజ సంస్థ శామ్‌సంగ్ తన తాజా ప్రీమియం స్మార్ట్‌దూరవాణి శ్రేణి గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు సిరీస్‌ను అధికారికంగా పరిచయం చేసింది. ఈ శ్రేణిలో గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు, గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు ప్లస్, గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు అల్ట్రా మోడళ్లను విడుదల చేసింది. అత్యాధునిక సాంకేతికత, మెరుగైన పనితీరు, స్పష్టమైన తెర నాణ్యత, కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలతో ఈ కొత్త శ్రేణి వినియోగదారులకు కొత్త అనుభూతిని అందిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కొత్త మోడళ్లలో గోప్యతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక ప్రైవసీ తెర సౌకర్యాన్ని అందించడం విశేషం. ఈ సౌకర్యాన్ని ప్రారంభించినప్పుడు ఫోన్‌ను నేరుగా చూస్తున్న వారికి మాత్రమే సమాచారం స్పష్టంగా కనిపిస్తుంది. పక్కన కూర్చున్నవారు లేదా వెనుక నుంచి చూసే వారికి తెర దాదాపు మసకబారినట్టుగా కనిపిస్తుంది. ప్రజా ప్రదేశాల్లో ప్రయాణించే వారు, వ్యక్తిగత సంభాషణలు లేదా బ్యాంకు సంబంధిత వివరాలు చూసే సమయంలో ఇది మరింత రక్షణ కల్పిస్తుంది. పనితీరు విషయంలో ఈ శ్రేణి మరింత శక్తివంతంగా రూపొందించబడింది. గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు అల్ట్రా మోడల్‌లో గెలాక్సీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్నాప్‌డ్రాగన్ ఎనిమిది ఎలైట్ జెన్ ఐదు ప్రాసెసర్‌ను వినియోగించారు. ఇది గత మోడల్‌తో పోలిస్తే సుమారు పందొమ్మిది శాతం వేగవంతమైన కేంద్రీయ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని, ఇరవై నాలుగు శాతం మెరుగైన గ్రాఫిక్స్ పనితీరును అందిస్తుందని కంపెనీ తెలిపింది. అధిక సామర్థ్యంతో గేమింగ్, దృశ్య రూపకల్పన, కృత్రిమ మేధస్సు ఆధారిత పనులను సులభంగా నిర్వహించవచ్చని పేర్కొంది. కెమెరా విభాగంలో కూడా ఈ శ్రేణి విశేష మెరుగుదలతో వచ్చింది. ప్రధానంగా రెండు వందల మెగాపిక్సెల్ ప్రధాన కెమెరాతో పాటు యాభై మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ లెన్స్, ఐదు రెట్లు ఆప్టికల్ జూమ్‌తో యాభై మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్, మూడు రెట్లు జూమ్‌తో పది మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ అమర్చారు. తక్కువ వెలుతురులోనూ స్పష్టమైన చిత్రాలు అందేలా విస్తృత అపెర్చర్ సౌకర్యం కల్పించారు. ముందుభాగంలో పన్నెండు మెగాపిక్సెల్ స్వీయ చిత్ర కెమెరాను అందించారు. ఆరు దశాంశం తొమ్మిది అంగుళాల స్పష్టత గల డైనమిక్ అమోలెడ్ ద్విగుణిత ఎక్స్ తెర, నూట ఇరవై హెర్ట్జ్ అనువర్తన పునరుత్పత్తి రేటుతో వస్తోంది. గొరిల్లా ఆర్మర్ రెండవ సంస్కరణ రక్షణతో తెర మరింత బలంగా ఉంటుంది. ఐదు వేల మిల్లీ యాంపియర్ గంటల సామర్థ్యమున్న బ్యాటరీ, అరవై వాట్ల వేగవంతమైన వైర్ ఛార్జింగ్ సౌకర్యంతో ఈ ఫోన్ అందుబాటులోకి వచ్చింది. కేవలం ముప్పై నిమిషాల్లోనే డెబ్బై ఐదు శాతం వరకు శక్తి నింపుకునే సామర్థ్యం ఉందని కంపెనీ వెల్లడించింది. ఏడున్నర దశాంశం తొమ్మిది మిల్లీమీటర్ల మందంతో ఇది ఇప్పటివరకు వచ్చిన అల్ట్రా మోడళ్లలో అత్యంత పలుచనైన ఫోన్‌గా నిలిచింది ధరల విషయానికొస్తే గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు ప్రారంభ ధర రూ. 87,999గా నిర్ణయించగా, గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు ప్లస్ ధర రూ. 1,19,999 నుంచి ప్రారంభమవుతుంది. గెలాక్సీ ఎస్ ఇరవై ఆరు అల్ట్రా పన్నెండు జీబీ ర్యామ్, రెండువందల యాభై ఆరు జీబీ నిల్వ సామర్థ్య మోడల్ ధర రూ. 1,39,999గా ఉంది. అత్యధిక నిల్వ సామర్థ్యంతో కూడిన ఒక టెరాబైట్ మోడల్ ధర రూ. 1,89,999గా నిర్ణయించారు. మార్చి 11, 2026 నుంచి ఎంపిక చేసిన మార్కెట్లలో అమ్మకాలు ప్రారంభమవుతాయి. ఏడు సంవత్సరాలపాటు ఆపరేటింగ్ వ్యవస్థ నవీకరణలు, భద్రతా నవీకరణలు అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది.

మన వార్త
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026
MANA VAARTHA


# ప్రభాస్ బుచ్చిబాబు కాంబో నిజమా?..



**హైదరాబాద్** సుకుమార్ శిష్యుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన బుచ్చిబాబు సన తన తొలి చిత్రం ఉప్పెనతోనే టాలీవుడ్ దృష్టిని ఆకర్షించాడు. ఆ సినిమా ఘన విజయం సాధించడంతో ఒక్కసారిగా బుచ్చిబాబు పేరు పెద్దగా వినిపించింది. రెండో సినిమాకు కాస్త గ్యాప్ తీసుకున్నప్పటికీ, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో 'పెద్ది' అనే భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తూ మళ్లీ హాట్ టాపిక్‌గా మారాడు. ఈ చిత్రం ఇంకా విడుదల కాకముందే బుచ్చిబాబుకు మరో బిగ్ ఆఫర్ వచ్చిందనే టాక్ సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తదుపరి చిత్రానికి బుచ్చిబాబు దర్శకత్వం వహించే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో స్పిరిట్, కల్కి 2898 ఏడీ, సలార్ పార్ట్ 2 వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, మరో కొత్త కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. 'ది రాజాసాబ్' ఫలితం ఆశించిన స్థాయిలో రాకపోవడంతో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్‌కు మరో అవకాశం ఇవ్వాలని ప్రభాస్ భావిస్తున్నాడనే టాక్ కూడా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై మరో భారీ ప్రాజెక్ట్‌కు రంగం సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఏప్రిల్ 30న 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో ఆ సినిమా పనులు పూర్తయ్యాక బుచ్చిబాబు ప్రభాస్ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ వర్క్ మొదలుపెట్టనున్నారని సమాచారం. కథా నేపథ్యం, జానర్ వంటి అంశాలు ప్రస్తుతం గోప్యంగా ఉంచుతున్నప్పటికీ, ఇది కూడా భారీ బడ్జెట్‌తో రూపొందే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఉంటుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ – బుచ్చిబాబు కాంబినేషన్ నిజమైతే టాలీవుడ్‌లో మరోసారి పెద్ద సెన్సేషన్ క్రియేట్ కావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'ఆయా షేర్' హుక్ స్టెప్‌పై వివాదం



**హైదరాబాద్** ది ప్యారడైజ్ చిత్రంలోని 'ఆయా షేర్' పాట విడుదలైన కొద్ది గంటల్లోనే సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. నాని జన్మదిన సందర్భంగా విడుదల చేసిన ఈ ఉత్సాహభరిత గీతం అభిమానులను ఆకట్టుకుంటుండగా, ఇప్పుడు అదే పాట హుక్ స్టెప్‌పై కాపీ ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. పాటలో నాని వేసిన ఉత్సాహభరిత నృత్య భంగిమ ప్రేక్షకులను ఆకర్షించగా, ఆ భంగిమనే వివాదానికి కారణమైంది. సామాజిక మాధ్యమాల్లో ప్రాచుర్యం పొందిన నర్తకుడు బాబా జాక్సన్ ఈ హుక్ స్టెప్ తనదేనని ఆరోపించారు. గతంలో తాను చేసిన నృత్య వీడియోను ప్రస్తావిస్తూ, రెండింటినీ పోల్చి చూపిస్తూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. దీంతో ఈ అంశం ఒక్కసారిగా వైరల్ అయింది. నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు రెండు నృత్య భంగిమలు ఒకేలా ఉన్నాయని అంటుండగా, మరికొందరు నృత్యాల్లో ఇలాంటి కాళ్ల కదలికలు సాధారణమేనని, వాటిని కాపీగా పరిగణించడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఈ పాటకు ప్రముఖ నృత్యదర్శకుడు సుధన్ మాస్టర్ నృత్య రూపకల్పన చేశారు. కాబట్టి ఈ ఆరోపణలపై ఆయన లేదా చిత్ర బృందం స్పందిస్తారా అన్నది ఆసక్తిగా మారింది. ఇప్పటికే ఈ గీతం భారీ ఆదరణ పొందుతున్న నేపథ్యంలో వివాదం మరింత ప్రచారం తీసుకువచ్చింది. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ ప్రధాన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మోహన్ బాబు ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. మరికొంత మంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి నెలలో విడుదల చేయాలనుకున్నప్పటికీ, చిత్రీకరణ పూర్తికాకపోవడంతో ఆగస్టు 21కు వాయిదా వేశారు. మాస్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలయ్యాక ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

# జితేశ్ శర్మ సంచలన వ్యాఖ్యలు



**ముంబై** భారత యువ క్రికెటర్ జితేశ్ శర్మ చేసిన తాజా వ్యాఖ్యలు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సాధారణంగా ప్రతి ఆటగాడు తన జట్టు టాప్ ఆర్డర్ బలంగా ఆడి భారీ స్కోరు చేయాలని కోరుకుంటాడు. అయితే జితేశ్ మాత్రం తన జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్లు త్వరగా అవుట్ కావాలని దేవుడిని ప్రార్థిస్తానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన జితేశ్ శర్మ, తన వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశాన్ని స్పష్టంచేశారు. జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో, వికెట్లు వరుసగా పడిపోయిన పరిస్థితిలోనే తనకు బ్యాటింగ్ చేసే అవకాశం వస్తుందని, అటువంటి క్లిష్ట సమయంలో జట్టును గెలిపిస్తేనే అసలైన సంతృప్తి కలుగుతుందని తెలిపారు. సవాళ్లను ఎదుర్కొంటూ జట్టును విజయపథంలో నడిపించడం ద్వారానే ఆటగాడిగా గుర్తింపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒత్తిడి పరిస్థితుల్లో ఆడటం తనకు ఇష్టమని, అప్పుడు తన సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని జితేశ్ పేర్కొన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారగా, కొందరు అభిమానులు ఆయన ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తుండగా, మరికొందరు దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# జింబాబ్వేపై భారత్ భారీ విజయం...




టీ20 వరల్డ్ కప్ టైటిల్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన డూ ఆర్ డై మ్యాచులో టీమిండియా ఘన విజయం సాధించింది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ (55), హార్దిక్ పాండ్యా (50) హాఫ్ సెంచరీలతో దుమ్మురేపగా చివర్లో తిలక్ వర్మ (44) మెరుపులు మెరుపులు మెరిపించడంతో జింబాబ్వేను 72 పరుగుల తేడాతో చిత్తు చేసింది టీమిండియా. గురువారం (ఫిబ్రవరి 26) చెన్నైలోని చిదంబరం మైదానం వేదికగా జరిగిన ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. సంజు శాంసన్ (24), ఇషాన్ కిషన్ (38), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (33) రాణించారు. భారీ ఛేధనలో ఓవర్లన్నీ ఆడిన జింబాబ్వే 6 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసి 72 రన్స్ తేడాతో భారీ ఓటమి చవిచూసింది. వచ్చినోళ్లు వచ్చినట్లే వీర బాదుడు: టీ20 వరల్డ్ కప్ సూపర్ 8 రౌండ్‌లో సౌతాఫ్రికాపై ఓటమి పాలై కసి మీదున్న భారత బ్యాటర్ల జింబాబ్వేపై రెచ్చిపోయారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా బ్యాటర్లు వచ్చినోళ్లు వచ్చినట్లే దంచికొట్టారు. రింకు స్థానంలో జట్టులోకి వచ్చిన సంజు శాంసన్ (24) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఫామ్ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతోన్న స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55, 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లు) కంబ్యాక ఇచ్చాడు. ఇక ఫస్ట్‌డౌన్ లో బ్యాటింగ్ కు దిగిన ఇషాన్ (38) కూడా క్రీజులో ఉన్నంత సేపు పరుగుల వర్షం కురిపించాడు. ఇక, స్లోగా బ్యాటింగ్ చేస్తున్నారంటూ విమర్శలు ఎదుర్కొంటున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డారు. స్కై కేవలం 13 బంతుల్లోనే మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాది 33 రన్స్ చేసి ఔట్ కాగా.. తిలక్ 16 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లు కొట్టి 44 రన్స్ చేశాడు. ఇక, చివర్లో స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గ్రౌండ్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాది హాఫ్ సెంచరీతో పూర్తి చేసుకున్నాడు. చివర్లో తిలక్, పాండ్యా శివాలెత్తి ఆడటంతో టీ20 వరల్డ్ కప్ హిస్టరీలోనే టీమిండియా తమ తొలి అత్యధిక స్కోర్ (256) నమోదు చేసింది. సంజు శాంసన్ (24), ఇషాన్ కిషన్ (38), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (33) కూడా రాణించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. జింబాబ్వే బౌలర్లలో సికిందర్ రజా, మఫోసా, ముజరాబానీ తలో వికెట్ తీశారు. అనంతరం జింబాబ్వే 257 పరుగుల లక్ష్యంతో ఛేధనకు దిగింది. ఈ మ్యాచులో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియాకు అదిరిపోయే ఆరంభం దక్కింది. రింకు స్థానంలో జట్టులోకి వచ్చిన సంజు శాంసన్ (24) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఫామ్ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతోన్న స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55, 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లు) కంబ్యాక్ ఇచ్చాడు. ఈ మ్యాచులో ఫస్ట్ డౌన్ లో బ్యాటింగ్ కు దిగిన ఇషాన్ (38) కూడా క్రీజులో ఉన్నంత సేపు పరుగుల వర్షం కురిపించాడు. ఇక, స్లోగా బ్యాటింగ్ చేస్తున్నాడంటూ విమర్శలు ఎదుర్కొంటున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. స్కై కేవలం 13 బంతుల్లోనే మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాది 33 రన్స్ చేసి ఔట్ కాగా.. తిలక్ 16 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లు కొట్టి 44 రన్స్ చేశాడు. ఇక, చివర్లో స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గ్రౌండ్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాది హాఫ్ సెంచరీతో పూర్తి చేసుకున్నాడు. చివర్లో తిలక్, పాండ్యా శివాలెత్తి ఆడటంతో టీమిండియా వరల్డ్ కప్ హిస్టరీలోనే తమ తొలి అత్యధిక స్కోర్ (256) నమోదు చేసింది. బెన్నెట్ ఒంటరి పోరాటం: 257 పరుగుల భారీ లక్ష్యంతో ఛేధన మొదలుపెట్టిన జింబాబ్వే విజయం కోసం చివరి వరకు పోరాడింది. ఆ జట్టు ఓపెనర్ బెన్నెట్ (97) రాణించిన జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. కెప్టెన్ సికందర్ రజా (31) ఫర్వాలేదనిపించాడు. భారత బౌలర్లు మొదట్లో వికెట్లు తీయకున్నా పరుగులు రాకుండా కట్టడి చేశారు. దీంతో చేయాల్సిన పరుగులు బంతులకు మధ్య వ్యత్యాసం భారీగా పెరగడంతో జింబాబ్వే బ్యాటర్లపై ఒత్తిడి నెలకొంది. వేగంగా ఆడే క్రమంలో చివర్లో వెంటనే వెంటనే జింబాబ్వే వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో అర్షదీప్ 3 వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీశారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com